క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లగూడ, పెద్దబండ, కలెక్టరేట్, బీటీఎస్, ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్డు, పద్మావతికాలనీ, క్రాంతినగర్, తిరుమలనగర్, పద్మానగర్, విద్యుత్‌కాలనీ, మీర్‌బాగ్ కాలనీ, వీటీకాలనీ, రాఘవేంద్రకాలనీ, హైదరాబాద్ రోడ్డు, రవీంద్రనగర్, బీట్ మార్కెట్, శివాజీనగర్, ఎన్జీ కాలనీ, క్లాక్‌టవర్, రామగిరి, కనకదుర్గ వీధి, శ్రీనివాసనగర్ కాలనీ, సావర్కర్‌నగర్, గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

18న సకల జనుల విజయ సంకల్ప సభ

నల్లగొండ టూటౌన్ : ఈ నెల 18న నల్లగొండ పట్టణంలో నిర్వహించే సకల జనుల విజయ సంకల్ప బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి నల్లగొండలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు సకల జనుల విజయ సంకల్ప సభగా నామకరణం చేశామన్నారు

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

కట్టంగూర్ : నకిరేకల్‌లో ఈ నెల 20న జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కట్టంగూర్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు సీహెచ్ జనార్దన్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన నారపాక పార్వతమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.10వేల నగదును మాజీ సర్పంచ్ మునగాల అంతిరెడ్డి ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పార్వతమ్మ అనారోగ్యంతో మృతచెందడంతో ఆ గ్రామ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి.. పార్వతమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అందించిన రూ.10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

చిరుమర్తి ఇంటింటి ప్రచారం

నకిరేకల్ : మున్సిపాలిటీలోని 17,18,19, 20 వార్డుల్లో నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నకిరేకల్‌లో చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల బాలరాజు యాదవ్, డాక్టర్ చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్నరాజ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు పల్లె విజయ్, చౌగోని రాములమ్మసైదులు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

చిట్యాల: మండలంలోని వట్టిమర్తిలో పరిధిలో గల శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నిర్వహించిన పంచామృతాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు, సాయి సేవకులు తదితరులున్నారు.

చిరుమర్తి మనోజ్‌కుమార్ ప్రచారం

చిట్యాల మున్సిపాలిటీలోని పదో వార్డులో నకిరేకల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కుమారుడు మనోజ్‌కుమార్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, గ్రంథాలయ చైర్మన్ దాసరి నర్సింహ పాల్గొన్నారు.

ఏకాగ్రతతో బస్సులు నడపాలి

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ డ్రైవర్లు బస్సు నడిపే సమయంలో ఏకాగ్రత అవసరమని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్‌ఐ మోహన్ అన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉత్తమ డ్రైవర్లు, కండక్టర్లుగా ఎంపికైన వారికి గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రశంసా పత్రాలను అందజేసి మాట్లాడారు. డిపోలో పని చేస్తున్న మౌలానా 31 ఏళ్లు, జి. వెంకన్న 27 ఏళ్లు, చాంప్లా 27 ఏళ్లుగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా బస్సులు నడిపించి ప్రయాణికులను సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ మాట్లాడుతూ డిపోకు చెందిన డ్రైవర్లు ప్రమాద రహిత డ్రైవర్లుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. అక్టోబర్‌లో అధిక ఆదాయం తీసుకువచ్చి ఉత్తమ 'జాతీ రత్నాలు'గా కండక్టర్లు ఎం. హైమా, బివై కోటయ్య, కె. శ్రీనివాస్‌లు అధిక ఆదాయంతో పాటు కెఎంపీఎల్ సాధించిన టీమ్స్ డ్రైవర్లకు సైతం ప్రశంసా పత్రాలతో పాటు 'మాస రథ చక్రాలు' పురస్కారం అందించనున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ డిపో మేనేజర్ సంధ్యారాణి సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ వస్తే అభివృద్ధి కుంటుపడుతుంది

- నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి



తిప్పర్తి మండలంలోని సిలార్మియాగూడెంలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి



మాడుగులపల్లి : చెరువుపల్లిలో మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండలంలోని సిలార్మియాగూడెం, గంగన్నపాలెం, కాశివారిగూడెం, రాయినిగూడెం, జొన్నగడ్డలగూడెం, అంతయ్య గూడెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో చేయలేని అభివృద్ధిని 9 సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో చేసి చూపించామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు గెలిస్తే రైతులకు ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా పథకాలు ఉండవన్నారు. తిప్పర్తి మండలం లోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు వేయించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, తిప్పర్తి మండల మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రమాద కవితనరేందర్ రెడ్డి, లోడంగి గోవర్దన్, వనపర్తి నాగేశ్వరరావు, కందుల లక్ష్మయ్య, జీడిపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే రైతు కంట కన్నీరే

మాడగులపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మిగిలేది కన్నీరేనని నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మాడగులపల్లి మండలంలోని ఇందుగుల, చెరువుపల్లి, దాచారం, కొత్తగూడెం గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి చేసే వారిని ప్రజలు పెద్ద మనసుతో ఆదరించాలని కోరారు. పదవులు అనుభవించి ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోని కొందరు ఎన్నికలు రాగానే డబ్బు సంచులతో ప్రజలను ప్రలోభ పెట్టేందుకు వస్తున్నారని పరోక్షంగా కోమటిరెడ్డిని విమర్శించారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతోందని జోస్యం చెప్పారు. సాగుకు నిరంతర విద్యుత్ దండగని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనడం రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ సైదులుగౌడ్, సర్పంచులు సైదమ్మ, సాలమ్మ, సింగం శివ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పోకల రాజు, కట్టా దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న కంకణాల శ్రీధర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నెల్లికల్ లిఫ్టును 16 నెలల్లో పూర్తి చేస్తామన్న సీఎం కేసీఆర్ హామీ 36 నెలలైనా నెరవేరలేదని, ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. నిమ్స్ ఆస్పత్రి నుంచి డిశార్జ్ అయిన శ్రీధర్‌రెడ్డి గురువారం నల్లగొండలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ హాలియా సభకు వస్తున్న సందర్భంగా నెల్లికల్ లిఫ్ట్ శంకుస్థాపన శిలాఫలకం వద్ద నిరసన తెలుపుతుండగా, ఆటో డ్రైవర్ ఆటోను మీదికి తీసుకొస్తుండగా అడ్డుకోబోతే తనపై బీఆర్‌ఎస్ కార్యకర్తలు దాడి చేశారని తెలిపారు. ఇప్పటి వరకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించినా సాగర్ నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, పక్కనే కృష్ణానది ఉన్నా సాగు, తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు చింత ముత్యాల్‌రావు, దాసోజు సైదాచారి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, ఐతరాజు సిద్ధు, పాలకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్ సతీమణి ఇంటింటి ప్రచారం



దుస్తులు ఇస్త్రీ చేసి ఓటు అడుగుతున్న గాదరి కమల

శాలిగౌరారం : తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ కిశోర్ సతీమణి కమల గురువారం మండలంలోని ఊట్కూరు, శాలిగౌరారం గ్రామాల్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధానరోడ్డు వెంట ఉన్న దుకాణదారుల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. టీ దుకాణం వద్ద టీ చేసి, టిఫిన్ బండి వద్ద దోశాలు వేసి, లాండ్రీ షాపు వద్ద దుస్తులు ఇస్త్రీ చేసి, కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం వద్ద దుస్తులు కుట్టి బీఆర్‌ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వి, మాజీ చైర్మన్ కట్ట లక్ష్మి, మాజీ జెడ్పీటీసీ అయితగోని సునిత, వైస్ ఎంపీపీ కందుల అనితారెడ్డి, స్థానిక సర్పంచ్ బట్ట హరిత, ఎంపీటీసీ జోగు సైదమ్మ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రామగిరి (నల్లగొండ): తిప్పర్తి మండలంలోని పజ్జూరుకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ వార్డు మెంబర్ మురారిశెట్టి అరుణభాషయ్య, సింగం లింగయ్య, కొత్తపల్లి లింగయ్యలు గురువారం తిప్పర్తి జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంజరాల సైదులు, రాగి మురళి, సురిగి రామకృష్ణ, శోభన్‌బాబు, జంజరాల వెంకన్న, సింగం సైదులు, చిలుముల శ్రీను, పల్లె సతీష్ పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్ : మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామానికి చెందిన 50 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండడి రాంచంద్రారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాచర్ల శ్రీను, రమేష్, ఆంజనేయులు, లవకుమార్, దశరథ, తిరుపతి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

వీరేశం సమక్షంలో..

చిట్యాల: మండలంలోని సుంకెనెపల్లి, తాళ్లవెల్లెంల, చిట్యాల మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు గురువారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుంకెనెపల్లి గ్రామానికి చెందిన ఆవుల యాదయ్య ఆధ్వర్యంలో బట్టు కృష్ణ, కక్కిరేణి మల్లయ్య, ఆవుల నర్సింహ, ఆవుల కృష్ణ, కొత్త అంజయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాంరెడ్డి, కాకులారపు బొర్రారెడ్డి, బుచ్చిరెడ్డి, తాళ్లవెల్లెంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నార్కట్‌పల్లి : మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఎస్‌ఎంసీ చైర్మన్ మర్రి రాజ్‌కుమార్, జంగిలి లింగయ్య, ఎండీ అక్బర్, అన్వర్, గోండ్యాల యాదయ్య, మిడిదొడ్డి గణేశ్ గురువారం నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీలు అల్లుబెల్లి రవీందర్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, సర్పంచ్‌లు మదాసు చంద్రశేఖర్, సామ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దం అండాలు తదితరులు ఉన్నారు.

డబ్బుకు ఆశపడితే ఐదేళ్లు గోసపడతాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చొల్లేటి ప్రభాకర్

నల్లగొండ టూటౌన్ : ఓటును డబ్బుకు అమ్ముకోవద్దని, రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బులకు ఆశపడితే ఐదేళ్లు గోసపడతామని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ అన్నారు. గురువారం నల్లగొండలో జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ఆధ్వర్యంలో డబ్బుకు ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానం పోస్టర్లను చొల్లేటి ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసే అభ్యర్థుల నైతికత, అర్హత, నిబద్ధత, సమర్థత చూసి ఎన్నుకోవాలని కోరారు. ఓటును నోటుకు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతామన్నారు. అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు జై భారత్ ఆధ్వర్యంలో క్యాంపెయిన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, సుధాకర్, వీరయ్య, అశోక్‌కుమార్, యాదగిరి, వెంకటేశం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సేవ చేసేవారిని గుర్తించి ఓటు వేయాలి

నల్లగొండ టౌన్ : నిస్వార్థంతో ప్రజలకు సేవ చేసేవారిని గుర్తించి ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని నల్లగొండ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ కోరారు. గురువారం స్థానిక ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను కలిసి తన కంప్యూటర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అలరించిన అన్నమాచార్య సంకీర్తనలు



గానం చేస్తున్న రాపోలు రమణమ్మ

రామగిరి(నల్లగొండ): అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణం రామగిరిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో రాపోలు రమణమ్మ ఆలపించిన అన్నమాచార్య సంకీర్తన గానాలు అలరించాయి. వాద్య సహకారం దూళిపాక శ్రీనివాస్, తబలా జయప్రకాష్, రిథమ్ భిక్షం, వ్యాఖ్యానం శ్రీనివాస్ నిర్వహించారు. అన్నమాచార్య సంకీర్తన ప్రచార సమితి సభ్యులు ఎం. పురుషోత్తమాచార్యులు, రాపోలు వెంకటేశ్వర్లు, ఎం.ఎల్. నర్సింహారావు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యం

నల్లగొండ టౌన్ : కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్‌హాషం, సీనియర్ నాయకుడు బిరుదోజు రామాచారి అన్నారు. నల్లగొండ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం పట్టణంలోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994లో నంద్యాల నర్సింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించామన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పి సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, భూతం అరుణ, సైదాచారి, చింతల శోభన్, కట్టా అంజయ్య, కర్నాటి శ్రీరంగం, కొండ సిద్ధార్థ, మారగోని ప్రణయ్, శ్రీనివాసచారి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

'రాష్ట్రాన్ని అప్పలకుప్పగా మార్చిన కేసీఆర్'

శాలిగౌరారం: మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తన పాలనలో అప్పులకుప్పగా మార్చారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం మండలంలోని ఉప్పలంచ, రామాంజాపురం, మనిమద్దె, ఎన్‌జి కొత్తపల్లి, భైరవునిబండ, తక్కెళ్ళపహాడ్, జాలోనిగూడెం, తిరుమల రాయునిగూడెం, శాలిగౌరారం గ్రామా ల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్‌తో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప్పలంచ సర్పంచ్ బండారు మల్లయ్య, రామగిరి, తిరుమలరాయునిగూడెం ఉప సర్పంచ్‌లు ఆకుల శ్రీను, పడాల లింగమ్మ, ఉప్పలంచ, గురుజాల, రామాంజాపురం, మనిమద్దె, తుడిమిడి గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ సురేశ్‌రెడ్డి, శాలిగౌరారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, అన్నెబోయిన సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ సురేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డికి విద్యార్థి సంఘం మద్దతు

నల్లగొండ టౌన్ : నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఏర్పుల శ్రవన్‌కుమార్ తెలిపారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మద్దతు తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను గురువారం స్థానికంగా జరిగిన కార్యక్రమంలో వారు విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్‌ఎస్‌కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. ఇంటికో ఉద్యోగమంటూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కొప్పోలు విష్ణువర్ధన్, బొజ్జ మధు, బనీ, వెంకట్, శివ, నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు నిరుద్యోగ జేఏసీ ..

నకిరేకల్ : రాబోయే ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశానికి నిరుద్యోగులు మద్దతు పలికి గెలిపించాలని నిరుద్యోగ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎర్రమాద శ్రీనివాస్ కోరారు. నకిరేకల్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావడం లేదని, వేలాది కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కొండ శివ, సలీం, రాము, శంకర్, గణేశ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ పాలన బీజేపీతోనే సాధ్యం

శాలిగౌరారం: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన బీజేపీతోనే సాధ్యమవుతుందని తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. శాలిగౌరారం మండలంలోని వంగమర్తి ఇటుకులపహాడ్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్, అల్లె రాములు, తోట వినోద్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో బీఆర్‌ఎస్ విఫలం

రామగిరి (నల్లగొండ): సంక్షేమ పథకాల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని నల్లగొండ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం తిప్పర్తి మండలం గడ్డికొండారంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వినయ్‌కుమార్, మైనం మల్లయ్య, వంగూరి రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



జర్నలిస్టులను సన్మానిస్తున్న చేతన స్కూల్ వ్యవస్థాపకుడు పుచ్చకాయల వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి : జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి మండల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను మండల కేంద్రంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చేతన స్కూల్ వ్యవస్థాపకుడు పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, జర్నలిస్టులు ప్రజ్ఞాపురం శివశంకర్, బాశెట్టి శ్రీనివాస్, సురిగి కృష్ణ, దేవరశెట్టి నారాయణ, సాథత్‌అలీ, పసునూరి చంద్రశేఖర్, బండారు రాంబాబు, రాధారపు రమేష్, కొమ్ము యాదగిరి, మంద శివకుమార్, సోమ వెంకట్‌రెడ్డి, బండారు చంద్రశేఖర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

బీజేపీ అభ్యర్థి ప్రచారం

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నకిరేకంటి మొగిలయ్య గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కెట్ రోడ్డు, మెయిన్ రోడ్డు వెంట వ్యాపారులను కలిసి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు పల్స శ్రీను గౌడ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మండల వెంకన్న, శివకృష్ణ, కొరివి శంకర్, పబ్బు వెంకన్న రాచకొండ గోపి, ఐతగోని అనిత, గోలి ప్రభాకర్, మైల శ్రీనివాస్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

మర్రిగూడ : మండలంలోని కొట్టాల బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం రాజుగౌడ్, మాజీ సర్పంచ్ నకిరేకంటి యాదయ్యతోపాటు పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు గురువారం మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గంట ఆంజనేయులు, గంట వెంకటయ్య, నకిరేకంటి రమేష్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని గురుకుల, కళాశాలలో పీజీటీ ఇంగ్లిష్ సబ్జెక్ట్ బోధించేందుకు పార్ట్ టైమ్ ఉద్యోగానికి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.ఇంద్రావతి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దేవత్‌పల్లిలో కొనసాగుతున్న కొండమల్లేపల్లి టీడీడబ్ల్యూయూఆర్‌జేసీ బాలికల పాఠశాలలో ఈ నెల 18లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డిగ్రీలో 55 శాతం ,బీఈడీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులవ్వడంతోపాటు టెట్ క్వాలిఫై అయి ఉండాలన్నారు. వివరాలకు 833392577 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

మునుగోడులో ఆదర్శ వివాహం



నూతన జంటకు బహుమతి అందజేస్తున్న జంబూద్వీప జన జాగృతి సభ్యులు

మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కిరణ్ కుమార్, చల్మెడ గ్రామానికి చెందిన కావేరి గురువారం మునుగోడు ఆదర్శ వివాహం చేసుకున్నారు. జంబూద్వీప జన జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వివాహానికి ఇరువురి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో పాటు జంబూద్వీప జన జాగృతి సభ్యులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహం జన జాగృతి రాష్ట్ర రిచువల్ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు చేతులమీదుగా జరిగింది. కార్యక్రమంలో ఏర్పుల గాలయ్య, అంజి, సంజీవ్, గిరి పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

నార్కట్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన చింతల లింగమ్మ అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. బాధిత కుటుంబానికి సమిష్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యుడు జెట్టి శివప్రసాద్ గురువారం 50 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వంగాల సాయిచరణ్, నోముల స్వామి, వల్లమల సూర్యప్రకాష్, శోభన్‌బాబు, కొండగడప చింటు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తాం

- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి

నల్లగొండ రూరల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ మండలంలోని అన్నారం, వెలుగుపల్లి, ముశంపల్లి, రసూల్‌పురం, తొరగల్, ఎం దుప్పలపల్లి, జి చెన్నారం, కొత్తపల్లి, కతాల్‌గూడెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, ఎంపీపీ సుమన్ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సబిత ప్రచారం

నల్లగొండ: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత నల్లగొండ పట్టణంలోని 25, 37 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల జానకి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం పాల్గొన్నారు.

పత్తి కూలీలకు భలే డిమాండ్

- కిలో పత్తి తీస్తే రూ.10 నుంచి రూ.12
- మహిళా కూలీలకు చేతినిండా పని



శాబ్దుల్లాపురంలో పత్తి తీస్తున్న కూలీలు

కనగల్ : వరి సాగు చేసిన రైతులు పంటను హార్వెస్టర్లతో కోయిస్తుండడంతో కూలీలతో పని లేకుండా పోయింది. అయితే పత్తికి అలాంటి అవకాశం లేకపోవడంతో యజమానులు కూలీలను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో పత్తి తీసే కూలీలకు డిమాండ్ ఏర్పడింది. కనగల్ మండల వ్యాప్తంగా వేలాది మంది కూలీలు పత్తి ఏరేందుకు వెళ్తున్నారు. దీంతో ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, ట్రాలీ యజమానులకు చేతినిండా పని దొరుకుతోంది. పత్తితీసే మహిళలకు గతంలో రూ.150 నుంచి రూ.200 వరకు చెల్లించే వారు. ప్రస్తుతం ఒక్కో కూలీ ఎన్ని కిలోల పత్తి ఏరితే అంత ఆదాయం వస్తోంది. సుమారు రోజుకు రూ.500 నుంచి రూ.1200 వరకు సంపాదిస్తున్నారు. వాహనదారులకు కిలో మీటర్ల చొప్పున రూ.700 నుంచి రూ.2000 వరకు చెల్లిస్తున్నారు.


కిలో పత్తి తీస్తే రూ.10 నుంచి రూ.12వరకు..

ప్రస్తుతం కిలోల చొప్పున కూలీలు పత్తి తీస్తున్నారు. సీజన్ ప్రారంభంలో కిలో పత్తిని తీయడానికి రూ.12 వరకు ఉండేది. ప్రస్తుతం పత్తి తగ్గడంతో రూ.10వరకు రైతులు చెల్లిస్తున్నారు. కిలోల చొప్పున రైతులు డబ్బులు చెల్లిస్తుండడంతో కూలీలు తెల్లవారుజాము నుంచే పత్తి చేనులోకి వెళ్లి పనులు మొదలుపెడుతున్నారు.

తగ్గిన వలసలు..

మూడేళ్ల నుంచి కనగల్ మండలంలోని పలు గ్రామాల్లో వలసలు చాలా వరకు తగ్గాయి. మండలంలోని రేగట్టె, పానుగోడు, జి యడవల్లి, శాబ్దుల్లాపురం, బోయినపల్లి, కనగల్, బచ్చన్నగూడెం, మార్తినేనిగూడెం గ్రామాల్లో సగం వరకు చెరకు కొట్టేందుకు విజయవాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఖమ్మం జిల్లాలకు వెళ్లేవారు. ప్రస్తుతం కనగల్ మండలంలో ఎక్కువగా పత్తిసాగు చేస్తుండడం కూలీలకు చేతినిండా పని దొరికి వలసలు తగ్గుముఖం పట్టాయి.


రోజుకు రూ.800 వరకు సంపాదిస్తున్నా



పత్తి తీసేందుకు రైతులు కిలోకు రూ.10 నుంచి రూ.12 వరకు చెల్లిస్తున్నారు. రోజుకు 70 నుంచి 80కిలోల వరకు పత్తి ఏరుతున్నా. రోజుకు రూ.800 వరకు సంపాదిస్తున్నా. కొంత మంది మహిళలు క్వింటాల్ పైగా పత్తి తీస్తూ రోజు రూ.1000 కిగా పైగా సంపాదిస్తున్నారు.

– సోము పుష్ప, శాబ్దుల్లాపురం


తెల్లవారుజామునే పనికి పోతున్నా



రోజువారీగా కిలోల పత్తి ఏరేందుకు తెల్లవారు జామునే పనికి పోతున్నా. మధ్యాహ్నం వరకు 60 కిలోలు ఏరితే రూ.600 వరకు డబ్బులు వస్తున్నాయి. కూలీ పనికి వెళ్లడం కన్నా కిలోల పత్తి ఏరితేనే డబ్బులు ఎక్కువగా వస్తున్నాయి.

– కోల లక్ష్మమ్మ, శాబ్దుల్లాపురం

ఒకే రోజులో పత్తి తీస్తున్నారు



నాకున్న 8 ఎకరాల భూమిలో 3 ఎకరాల్లో పత్తిసాగు చేశా. గతంలో రోజుల తరబడి కూలీలు పత్తి తీసేవారు. కిలోల చొప్పున కూలీ ఇస్తుండడతో ప్రస్తుతం ఒకటిరెండు రోజుల్లోనే మూడు ఎకరాల పత్తిని సులభంగా తీయగలుగుతున్నారు. తెల్లవారుజామున ఐదు గంటలకే పత్తి తీసేందుకు వస్తున్నారు.

– దాసిరెడ్డి శేఖర్‌రెడ్డి, రైతు, శాబ్దుల్లాపురం